నమస్తే తెలంగాణ

జోగుళాంబ గద్వాల వనపర్తి

5 | మహబూబ్‌నగర్, సోమవారం 15 జనవరి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY




ఆలశ శివర్ధన్‌రెడ్డి చిత్రపటానికిపూ లమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్‌వరి క్కంగ్‌ (ప్రెసిడెంట్‌కేటీ ఆర్,చి త్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

# ఆల కుటుంబానికి పరామర్శ

- బాధితకుటుం బసభ్యులనుఓ దార్చిన బీఆర్‌ఎస్‌వరి క్కంగ్‌ (ప్రెసిడెంట్‌కేటీ ఆర్
- హాజరైన ఎంపీ మన్నె, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీఎమ్మెల్యేలు
- భారీగాతర లివచ్చినబీఆ ర్‌ఎస్‌కా ర్యకర్తలు

భూత్పూర్, జనవరి 14 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి ఈ నెల 4వ తేదీన గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఏకాదశ దినకర్మ కార్యక్రమాన్ని అన్నాసాగర్‌లో నిర్వహించగా.. మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆల శశివర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆల కుటుంబ సభ్యులు తల్లి వరలక్ష్మి, భార్య శ్రీలతను పరామర్శించారు. అనంతరం ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గువ్వల బాలరాజుతో కలిసి అన్నాసాగర్‌లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేటీఆర్ రాకను తెలుసుకున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు అన్నాసాగర్‌కు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. కేటీఆర్ వెంట మాజీ చైర్మన్లు వాల్యానాయక్, ఇంతియాజ్ ఇసాక్, రజిని, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీలు కదిరె శేఖర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, గుంత మౌనిక, రమాశ్రీకాంత్, జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, కాటం ప్రదీప్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలుఉ న్నారు.



మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో మాట్లాడుతున్నబీఆ ర్‌ఎస్‌వరి క్కంగ్ ప్రెసిడెంట్‌కేటీ ఆర్,చి త్రంలో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, చంద్రశేఖర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గువ్వల బాలరాజు



తలపడుతున్నతె లంగాణ, ఉత్తరాఖండ్ పురుషులజ ట్లు

# హోరాహోరీగా..

- నేషనల్‌ఫా స్ట్–5నె ట్‌బాల్ టోర్నీ
- శుభారంభంచే సినతెల ంగాణ పురుషుల జట్టు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 14 : జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నేషనల్ ఫాస్ట్–5 సీనియర్ మహిళా, పురుషుల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ హోరాహోరీగా కొనసాగుతున్నది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పురుషుల విభాగంలో తెలంగాణ జట్టు 21–5తో ఉత్తరాఖండ్‌పై గెలువగా, మహిళల విభాగంలో తెలంగాణ జట్టు 30–05తో బెంగాల్‌పై గెలిచి శుభారంభం చేశాయి. పురుషుల విభాగంలో కేరళ జట్టు 32–12తో తమిళనాడుపై, ఛత్తీస్‌గఢ్ జట్టు 25–22తో బీహార్‌పై, కర్ణాటక జట్టు 31–14తో మహారాష్ట్రపై, గోవా జట్టు 27–15తో పుదుచ్చేరిపై, ఉత్తరప్రదేశ్ జట్టు 30–13తో మధ్యప్రదేశ్‌పై, హర్యానా జట్టు 44–22తో ఆంధ్రప్రదేశ్‌పై, జమ్మూకశ్మీర్ జట్టు 24–10తో తమిళనాడుపై, ఆంధ్రప్రదేశ్ జట్టు 28–14తో బెంగాల్‌పై గెలిచాయి. మహిళా విభాగంలో తమిళనాడు జట్టు 25–18తో పుదుచ్చేరిపై, కర్ణాటక జట్టు 20–12తో మహారాష్ట్రపై, బీహార్ జట్టు 29–11తో ఆంధ్రప్రదేశ్‌పై, ఢిల్లీ జట్టు 14–10తో రాజస్థాన్‌పై, హిమాచల్‌ప్రదేశ్ జట్టు 22–16తో బీహార్‌పై, పంజాబ్ జట్టు 19–14తో ఉత్తరప్రదేశ్‌పై, కేరళ జట్టు 31–05తో మధ్యప్రదేశ్‌పై, రాజస్థాన్ 22–21తో తమిళనాడుపై గెలిచాయి.

***క్రమశిక్షణ పాటించాలి..***

పట్టుదల క్రమశిక్షణతో ఆడితేనే క్రీడల్లో రాణిస్తారని నెట్‌బాల్ ఫెడరేషన్ ఎంపైర్ బోర్డు చైర్మన్ అశోక్‌ఆనంద్ అన్నారు. ఇండోర్ స్టేడియంలో నేషనల్ ఫాస్ట్–5, మహిళా, పురుషుల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీ రెండో రోజు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ టోర్నీ వివిధ రాష్ట్రాల జట్ల క్రీడాకారులు టోర్నీలో చక్కటి ప్రతిభ చాటాలన్నారు. నెట్‌బాల్ క్రీడలో రాణించే క్రీడాకారులకు క్రీడా కోటలో పోస్టల్, పోలీస్, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్‌కం టాక్స్ శాఖలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో టోర్నీ చైర్మన్ అమిత్‌అరోరా, కన్వీనర్ అకాశ్‌బత్రా, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆదిత్యరెడ్డి, ఖాజాఖాన్, ఉపాధ్యక్షుడుసా దత్‌ఖాన్, ట్రెజరర్ సోహెల్, రామ్మోహన్, అంజద్ పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సంక్రాంతి సంబురాలు

శ్రీశైలం, జనవరి 14 : శ్రీశైల మహాక్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమంగళాలను తొలగించి భోగభాగ్యాలను అందించే భోగి మంటలతో సంప్రదాయ ఘట్టంతో ఆదివారం తెల్లవారుజాము నుంచి మూడో రోజు ఉత్సవాలను జరుపుకొంటున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం భ్రమరాంబామల్లికార్జున స్వామిఅమ్మవార్లు రావణ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అక్కమహాదేవి మండపంలో ఉత్సవమూర్తులను రావణ వాహనంపై వేంచేబు చేసి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించిన అనంతరం డప్పు చప్పుళ్లు మేళతాళాలతో కళాకారుల సంప్రదాయ నృత్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. రావణవాహనంపై విహరించిన స్వామిఅ మ్మవార్లను వీక్షించేందుకుభక్తు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





రావణ వాహనంపైఆ దిదంపతులు



జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో ఈ నెల 16 నుంచి 21 వరకు జరుగనున్న అండర్–14 జాతీయ స్థాయి బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టు ఆదివారం బయల్దేరింది. ఫుట్‌బాల్ జట్టు క్రీడాకారులకు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నందిమల్ల తిరుపతి, గాయత్రి, వివిధ జిల్లాల శిక్షకులు ఉన్నారు.

***– వనపర్తి టౌన్, జనవరి 14***



సింగవట్నంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం



లింగాకారంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి

- నేటి నుంచి 21 వరకు సింగవట్నం బ్రహ్మోత్సవాలు
- 18న రథోత్సవం, 19న తెప్పోత్సవం
- నిండుకుండలా శ్రీవారిసముద్రం
- పర్యాటకుల కోసం జెట్ పడవ సౌకర్యం
- ఏర్పాట్లు చేసిన అధికారులు

# లింగాకారుడు.. లక్ష్మీనారసింహుడు

కొల్లాపూర్, జనవరి 14 : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం తర్వాత అంతటి ప్రాచుర్యం పొంది ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్నది నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సింగవట్నం లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం. కృష్ణమ్మ పరవళ్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న క్షేత్రానికి రాష్ట్ర ప్రజలే కాకుండా కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్వామి వారి ఆలయానికి ఎదురుగా రత్నగిరి కొండపై లక్ష్మీదేవి కొలువై ఉన్నది. ఇక్కడ లక్ష్మీనరసింహస్వామి లింగాకారంలో ఉండడం విశేషం. ఎంతో ప్రాచుర్యం కలిగిన ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 21 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. నెలపాటు సాగే జాతరకు భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారు. ఆలయం చెంతనే అతిపురాతనమైన శ్రీవారిసముద్రం చెరువు కృష్ణానది నీటితో తొణికిసలాడుతున్నది. భక్తులు నీటిలో విహరించేందు కు టూరిజంశాఖ ఆధ్వర్యంలో జెట్ పడవను ఏర్పాటు చేశారు. భక్తుల విడిది కోసం టూరిజంశాఖ కాటేజీలున్నాయి.

***స్వామి వారి ఇతిహాసం..***

స్వామి వారు ఇక్కడ వెలియడం వెనుక ఆసక్తికరమై న ఇతిహాసం ఉన్నది. 500 ఏండ్ల కిందట సురభివంశం 11వ తరం రాజు సింగమనాయుడు జటప్రోలు కేంద్రంగా ఈ ప్రాంతాన్ని పాలించేవారు. ఆయన రాజ్యంలో ఓ రైతు తన పొలంలో అరక దున్నుతుండగా లింగరూపంలో ఉన్న శిల నాగలి కర్రకు అడ్డుతగిలింది. రైతు ఆ శిలను పక్కకు తీసేశాడు. అయినా ఆ శిల మళ్లీ మళ్లీ నాగలికి అడ్డుపడుతూనే ఉంది. దీంతో ఆ రైతు ఆందోళనకు గురై తనను ఏ శక్తీ వేధించకూడదని ప్రార్థించాడు. తర్వాత సింగమనాయుని కలలో నరసింహస్వామి శిల రూపంతో కనిపించాడు. ఈ ప్రాంతానికి ఉత్తర దిశలో ఉన్న పొలంలో తాను లింగాకారంలో వెలిశానని, రోజూ రైతు నాగలికి అడ్డుతగులుతున్నా అతడు తనను నరసింహస్వామిగా గుర్తించడం లేదని చెప్పాడు. అదే రోజు నడిజాములో తనను గుర్తించి ప్రతిష్ఠించి పూజలు చేయాలన్నాడు. సింగమనాయుడు నిద్రలేచి తనకొచ్చిన కల నిజమా కాదా అని తెలుసుకునేందుకు సైన్యంతో పొలానికి వెళ్లి కాగడాల సాయంతో వెతికారు. లింగరూపంలో వెలిగిపోతున్న శిల కనిపించింది. కలలో దేవుడు చెప్పిన పోలికలన్నీ ఉండడంతో అప్పటికప్పుడు లింగాన్ని అభిషేకించి ప్రతిష్ఠించారని పురాణాలు చెబుతున్నాయి.

**ఉత్సవాల వివరాలు..**

- లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 15న శకటోత్సవం, పల్లకీసేవ.
- 16న సాయంత్రం మోహినీ అలంకరణ. రాత్రి 8గంటలకు కల్యాణోత్సవం(గజవాహన సేవ),
- 17న రాత్రి 7గంటలకు ప్రభోత్సవం.
- 18న సాయంత్రం 4గంటలకు రథోత్సవం.
- 19న ఉదయం రత్నలక్ష్మి అమ్మవారి అభిషేకోత్సవాలు, రాత్రికి పుష్కరిణిలో తెప్పోత్సవం.
- 20న శేషవాహన సేవ, డోలు ఉత్సవం.
- 21న సాయంత్రం 6 గంటలకు శ్రీవారి సముద్రంలో స్వామి వారికి హంసవాహన సేవ.
- ఉత్సవాలకు కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, వనపర్తి డిపోలు ప్రత్యేక బస్సులు నడపనున్నాయి.

# బ్రహ్మాండోత్సవం

- నేటి నుంచి ఉమామహేశ్వర స్వామిఉ త్సవాలు
- 22వ తేదీ వరకు కొనసాగనున్నజా తర
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- హాజరుకానున్నఎం పీ,ఎమ్మెల్యేలు

అచ్చంపేటరూరల్, జనవరి 14 : మండలంలోని రంగాపూర్ పంచాయతీ పరిధిలో నల్లమల కొండలపై శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. నేటినుంచి 22వ తేదీ వరకు వారంపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతియేటా మకర సంక్రాంతి సందర్భంగా ఉత్తరాయణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 14న ఆదివారం సాయంత్రం 6గంటలకు మకర సంక్రాంతి జ్యోతి దర్శనం అనంతరం మంగళహారతి నిర్వహిస్తారు. 15న (సోమవారం) సాయంత్రం 6:30 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠాపన, బలిహరణం, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతారు. రాత్రి 8 గంటలకు అచ్చంపేట భ్రమరాంబ ఆలయంతోపాటు, వివిధ గ్రామాల నుంచి విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసిన ప్రభలు ఉమామహేశ్వరానికి వస్తాయి. రాత్రి 2గంటలకు స్వామి వారు ఉమామహేశ్వరం కొండపై నుంచి మంగళ వాయిద్యాలతో పల్లకీ సేవతో కొండ కింది భోగమహేశ్వరం చేరుకుంటారు. 16న (మంగళవారం) తెల్లవారుజామున నాలుగు గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం వేదమంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించి అదే రోజు రాత్రి 7గంటలకు స్వామిఅమ్మవార్లకు పల్లకీసేవ నిర్వహిస్తారు. 17న (బుధవారం) రాత్రి 7గంటలకు అశ్వవాహన సేవ, 18న గురువారం రాత్రి 7గంటలకు నందివాహన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 16 నుంచి 22 వరకు జాతర సందర్భంగా ఉత్తరాయణ పుణ్యాశాల స్నానాలు, పూజలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఎంపీ రాములు, ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఆలయంలో కొలువైనపా ర్వతీపరమేశ్వరులు



ఉమామహేశ్వరఆ లయం

***భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి..***

బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో కొండపైకి గ్రానైట్‌తో మెట్లు, ఆలయం ముందు పార్కింగ్ షెడ్డు, భక్తులకు నిత్యాన్నదాన సత్రం, భక్తులకు వసతిగృహాలు నిర్మించినట్లు చెప్పారు. జాతరకు భక్తుల తాకిడి అధికంగా ఉన్నందున 14 నుంచి 24వ తేదీ వరకు భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నామన్నారు. కొండపైకి ఎటువంటి వాహనాలకు ప్రవేశం లేదన్నారు. బోగ మహేశ్వరంలో నిలిపి బస్సులో భక్తులు కొండపైకి వెళ్లాలని సూచించారు.

***కొండపైకి ప్రత్యేక బస్సులు..***

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉమామహేశ్వరస్వామి కొండపైకి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ మురళీదుర్గాప్రసాద్ తెలిపారు. అచ్చంపేట ఆర్టీసీ బస్సులను భక్తుల సౌకర్యార్థం కొండపైకి నడపనున్నట్లు పేర్కొన్నారు.

# పంటలకు చివరి తడి అందిస్తాం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మదనాపురం, జనవరి 14 : రైతులు వేసిన పంటలకు చివరి తడి అందిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఆదివారం ఇరిగేషన్ ఎస్‌ఈతో కలిసి రామన్‌పాడు రిజర్వాయర్‌తోపాటు తిర్మలాయపల్లి గ్రామ శివారులోని భీమా ఫేజ్–2 పంప్‌హౌజ్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో రైతులు వేసుకున్న మెట్ట పంటలు చివరి దశలో ఉన్నాయని, వీటికి ఒక తడి అందిస్తే అవి బయటపడతాయన్నారు. ముఖ్యంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి, వీపనగండ్ల, పాన్‌గల్ మండలాల్లో రైతులు వేరుశనగ, మినుములు, పెసర పంటలు వేశారని ఒక తడి నీటిని అందిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు. మరోపక్క జూరాల ప్రాజెక్టుతోపాటు వివిధ రిజర్వాయర్లలో నీరు అడుగంటడంతో కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా మదనాపురం మండలంలోని నెలివిడి, నర్సింగాపురం ఎత్తిపోతల పథకం పనిచేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎస్‌ఈని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం పైప్‌లైన్‌లో లోపాలు ఉన్నాయని, దీన్ని సరి చేసేందుకు. రూ.70లక్షలతో ఇదివరకే ప్రతిపాదనలు పంపామని చెప్పారు. ఆ పనులు పూర్తి చేసి త్వరలో రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా నెలివిడి, నర్సింగాపురం, కొన్నూరు. ద్వారకానగరంలోని చెరువులను నింపి వేసవిలో పశువులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



ఇరిగేషన్‌అధి కారులతో మాట్లాడుతున్నమ ంత్రిజూ పల్లి కృష్ణారావు

***రంగనాయకస్వామి ఆలయంలో పూజలు***

శ్రీరంగాపురం, జనవరి 14 : మండలకేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన రంగనాయకస్వామి ఆలయాన్ని మంత్రి జూపల్లి దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ రంగనాథస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని చెప్పారు. ఆయన వెంట జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఆదివాసీ జీవితాల్లో వెలుగులు

- దేశంలో రూ.24వేల కోట్లతో అభివృద్ధి
- నాగర్‌కర్నూల్ జిల్లా వాసులకు లబ్ధి
- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని
- వెయ్యి మంది చెంచులకు ఆహ్వానం

అచ్చంపేట, జనవరి 14 : దేశంలోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ అభియాన్ (పీఎం జన్‌మన్ యోజన) పథకం ద్వారా దేశవ్యాప్తంగా 105 జిల్లాలో రూ.24వేల కోట్లతో సంక్రాంతిని పురస్కరించుకొని సోమవారం ఢిల్లీ నుంచి ఉదయం 12 గంటలకు పీఎం మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. అందులో భాగంగా తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేయగా.. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆదివాసీల అభివృద్ధి కోసం కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పీఎం వర్చువల్ కార్యక్రమానికి అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ పీటీజీ పాఠశాలలో ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 88 చెంచు పెంటల నుంచి దాదాపు వెయ్యిమంది ఆదివాసీలను తీసుకొచ్చేందుకు డీటీడీవో, ఐటీడీఏ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆదివాసీ యువతీయువకులు, మహిళలకు ఉపాధి, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ, ఉపాధి కోసం నివేదిక పంపించారు. అందులో కొన్ని యూనిట్లు మంజూరు కాగా వాటిని లబ్ధిదారులకు అందించనున్నారు.

# అమెరికాలో వనపర్తి యువకుడు మృతి

- కుటుంబసభ్యులనుపరా మర్శించినమా జీమ ంత్రిని రంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 14 : వనపర్తి జిల్లా కేంద్రంలోని 13వ వార్డు రాంనగర్ కాలనీకి చెందిన గట్టు వెంకన్న, లావణ్య దంపతుల కుమారుడు దినేశ్ ఆదివారం అమెరికాలో మృతి చెందాడు. బీటెక్ పూర్తి చేసుకున్న దినేశ్ ఎంఎస్ చదివేందుకు గతేడాది డిసెంబర్ 28న అమెరికా వెళ్లాడు. కాగా, శనివారం రాత్రి భోజనం చేసి రూంలో పడుకున్న విద్యార్థి నిద్రలోనే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై తిరిగి వస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులు మరణవార్త తెలుసుకొని లబోదిబోమంటున్నారు. దినేశ్‌తోపాటు బీటెక్ పూర్తి చేసిన మరో తెలుగు విద్యార్థి కూడా రూంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దినేశ్ మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే, దినేశ్ మృతి వార్తను తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎదిగి వచ్చిన కొడుకును కోల్పోవడం చాలా దురదృష్టకరమని ధైర్యంగా ఉండాలని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని భరోసా కల్పించారు. పార్థివదేహాన్ని ఇండియాకు రప్పించడానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడుతానన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కూడా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, కౌన్సిలర్లు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రవి, కృష్ణ, చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, జాత్రునాయక్, రాము, ముత్తుకృష్ణ, చెన్నరాములు ఉన్నారు.



బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీమ ంత్రిని రంజన్‌రెడ్డి





